# ప్రజాశక్తి

శనివారం 15 ఏప్రిల్ 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి


# హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం

◆ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం ◆ ప్రజలకు సిపిఎం, సిపిఐ పిలుపు

◆ ఉత్సాహంగా 'ప్రచార భేరి' ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

దేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ గురించి గొప్పగా మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి విమర్శించారు. రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం ప్రజలంతా ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎండకట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలపై సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన ఈ నెల 14 నుంచి 30 వరకూ తలపెట్టిన ప్రచార భేరి కార్యక్రమం శుక్రవారం విశాఖ నగరంలో ఘనంగా ప్రారంభమైంది. తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్‌లోని ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మనుధర్మశాస్త్రమే దేశ రాజ్యాంగమని పేర్కొన్న వారే అంబేద్కర్ గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అంబేద్కర్ రచించిన




ప్రచారభేరి ర్యాలీలో జగ్గునాయుడు, జెవి.సత్యనారాయణ మూర్తి తదితరులు

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు వీరే రాజ్యాంగాన్ని సమీక్షించాలని కూడా అన్నారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలపైన భారాలు వేస్తోందన్నారు. మరో వైపు దేశంలో ఉన్న దేవాలయాలు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. నేడు దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మోడీ నిరంకుశ పాలనపై రాష్ట్రంలో ఉన్న అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షాలైన టిడిపి, జనసేనలు మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను, ముఖ్యంగా విశాఖ ఉక్కును మిగతా 2లో..

# మండుతున్న ఎండలు

విశాఖలో 41 డిగ్రీలు ◆ మరో 3 రోజులు ఇంతే..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎండ వేడికి జనం అల్లాడిపోతున్నారు. నాలుగు రోజుల నుంచి విశాఖలో ఉష్ణోగ్రతలు నానాటికీ పెరుగుతున్నాయి. శుక్రవారం 41.6 డిగ్రీల ఉష్ణోగ్రత నగరంలో నమోదైంది. ఇంట్లోంచి అడుగు తీసి బయట పెట్టాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. మరో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు శుక్రవారం రాత్రి వెల్లడించారు. నైరుతి గాలులు ఉన్నందున వేడి కొనసాగుతోందని చెబుతున్నారు. దక్షిణ కోస్తాలో ప్రస్తుతం ఆగ్నేయ గాలులు ఉండడంతో వేడి కాస్త తక్కువగా ఉంది. తూర్పు కోస్తా ప్రాంతంలో ఆగ్నేయ గాలులు ఇంకా అడుగుపెట్టలేదు. ఇవి ప్రవేశిస్తే వేడి కాస్త తగ్గే అవకాశాలున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది.



నిర్మానుష్యంగా మారిన రామాటాకీస్ రోడ్డు

## వేడి గాలులతో అల్లాడుతున్న జనం

విశాఖ నగరంలో వేడి గాలుల తాకిడి తీవ్రంగా ఉంది. ఉదయం 10 గంటల నుంచి రోడ్లపైకి వచ్చేందుకు జనం భయపడుతున్నారు. వడగాల్పులకు అనేక చోట్ల వృద్ధులు, పిల్లలు గురౌతుండడం కనిపిస్తోంది. గతంలో మాదిరిగా ఎక్కడికక్కడ చలివేంద్రాలు విశాఖలో కానరావడం లేదు. జివిఎంసి గతంలో ఏప్రిల్‌లో చొరవ చేసి చలి వేంద్రాలను ఏర్పాటు చేసేది. ఈ ఏడాది ఎక్కడా ప్రారంభించకపోవడం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు చల్లని మజ్జిగ, మంచినీరు, కొబ్బరినీళ్లు తాగుతూ ఉండాలని, లేదంటే వడదెబ్బకు గురౌతారని వాతావరణ కేంద్రం అధికారులు నిరంతరం హెచ్చరిస్తూనే ఉన్నారు. విశాఖలో సముద్రం ఉన్నందున కొంత చల్లగా ఉంటుందని, అయితే ప్రస్తుతం నైరుతి గాలులు, స్థానిక వాతావరణ కారణాలతో వేడి అధికంగా ఉందని అంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని వీరఘట్టంలో 43 డిగ్రీలు, రాజాంలో 42.93, తాడేపల్లిలో 42.28, రాయల్ చెరువులో 43.72, అమరావతిలో 42.31, చాగలమర్రిలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు శుక్రవారం నమోదయ్యాయి.

## 16న విశాఖలో 'నిర్విరామ హాస్యం'

▸ వార్త 2లో..

## అంబేద్కర్‌కు ఘన నివాళి

▸ వార్తలు లోపలి పేజీల్లో..

## 28 నుంచి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

▸ వార్త 7లో..

# స్థిరాస్తిలో వ్యాపార వృద్ధి

లక్ష్యంలో 67 శాతానికి చేరిక

అత్యధికంగా అనకాపల్లి, యలమంచిలి, చోడవరంల్లో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

2022-23 ఆర్థిక సంవత్సరంలో అనకాపల్లి జిల్లాలో స్థిరాస్తి లావాదేవీలు పెరిగాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయంలో ఇది ప్రతిబింబించకపోయినా, రిజిస్ట్రేషన్లలో ఈ పురోగతి కనిపిస్తోంది. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన క్రయ, విక్రయాల్లో భూములు, స్థలాల మార్కెట్ విలువను బట్టి ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆదాయం సమకూరింది. మార్కెట్ విలువ తక్కువున్నచోట ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగినా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే వార్షిక ఆదాయం లక్ష్యానికి తక్కువగానే నమోదైంది. మార్కెట్ విలువ ఎక్కువగా వున్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు తక్కువ జరిగినా సమకూరిన ఆదాయం ఎక్కువుగా వుంది. అనకాపల్లి జిల్లాలోని పది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి 2022-23లో రూ.368.08 కోట్ల ఆదాయం లభిస్తుందని ఆశించినప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 95,212 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.249.79 కోట్లు వచ్చింది. రిజిస్ట్రేషన్ శాఖ విధించుకున్న లక్ష్యంలో 67.86 శాతానికి చేరుకుంది.

జిల్లాలోని అనకాపల్లి, చోడవరం, కె.కోటపాడు, కోటవురట్ల, లంకెలపాలెం, మాడుగుల, నక్కపల్లి, నర్సీపట్నం, సబ్బవరం, యలమంచిలిల్లో పది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అత్యధికంగా 16,977 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరిగాయి. జిల్లా కేంద్రం కావడం, దీనిచుట్టూ వున్న భూములు విలువ పెరగడంతో ఆదాయ లక్ష్యంలో అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 77.50 శాతానికి వెళ్లింది. నక్కపల్లి ప్రాంతంలో 10,510 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగి ఆదాయ లక్ష్యంలో 82 శాతానికి చేరుకోగలిగింది. అనకాపల్లి తరువాత 13,124 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరిగిన యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 53.32 మిగతా 2లో..

## నేటి నుంచి చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శనివారం నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లోకి రానుంది. ఈ మేరకు ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లతో సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు జి.విజయ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మత్స్య సంపద పునరుత్పత్తి, మత్స్య సంపద సంరక్షణ దృష్ట్యా ప్రతి ఏటా చేపల వేట నిషేధ కాలాన్ని అమలుచేస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎపి మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ చట్టం-1995 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంప్రదాయ తెప్పలు, తెడ్డు / తెరచాప పడవల వారు మాత్రం వేట చేసుకోవొచ్చని వెల్లడించారు. చేపల వేట నిషేధ కాలంలో అర్హతగల ప్రతి మత్స్యకార కుటుంబానికీ రూ.10 వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్నారు.

## ఉక్కుపై బిజెపి వేయి నాల్కల ధోరణి

ఉధృత పోరుతో బుద్ధి చెప్పాలని సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రంలోని బిజెపి పాలకులు వేయి నాల్కల ధోరణి మరోమారు బహిర్గతమైందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఓ ప్రకటనలో శుక్రవారం విమర్శించారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగన్‌సింగ్ కులస్తే స్టీల్ ప్లాంట్‌ను కేంద్రం ఇప్పుడే ప్రైవేటీకరణ చేయాలని భావించడం లేదని, పరిశ్రమలో పూర్తిస్థాయి ఉత్పత్తి జరిగేందుకు అవసరమైన ప్రక్రియ కొనసాగుతుందని గురువారం ఉదయం ప్రకటించి ప్రజలలో ఆశలు రేకెత్తించి, సాయంత్రానికి మాటమార్చేసారన్నారు. ప్రైవేటీకరణ మిగతా 2లో..

## మొదటి పేజీ తరువాయి..

### హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం

ప్రైవేట్‌వారికి కట్టబెట్టే ప్రయత్నం విరమించాలని, రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న గాజువాకలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సభ జరుపుతామని తెలిపారు. అనంతరం జివిఎంసి 30వ వార్డులో ఇంటి ఇంటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఇరు పార్టీల నాయకులు ఎస్‌కె.రెహమాన్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, కె.సత్యానందరావు, వై.రాజు, పి.చంద్రశేఖర్, ఎం.సుబ్బారావు, జి.రాంబాబు, వి.కృష్ణారావు, సిఎస్.క్షేత్రపాల్, వి.నరేంద్ర కుమార్, రాజు, కె.కుమారి, అప్పలరాజు, ఎం.మన్మధరావు, ఎస్.నాగభూషణం పాల్గొన్నారు.

### స్థిరాస్తిలో వ్యాపార వృద్ధి

శాతానికి పరిమితమైంది. చోడవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 12,404 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లతో 62.80 శాతానికి వెళ్లగలిగింది. యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ప్రధాన రహదారులు, పరిశ్రమలకు ఆనుకొని వున్న యలమంచిలి, అచ్యుతాపురం, రాంబిల్లి ప్రాంతాల్లో భూముల విలువ ఎక్కువగా వున్నచోట భూ వివాదాలు వుండడంతో ఆ ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం పెద్దగా జరగలేదు. వివాదంలేని, తక్కువ మార్కెట్ విలువ కలిగిన ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు ఎక్కువ జరిగాయి. ఆయాచోట్ల ఆదాయం తక్కువగా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

**2022-23లో సబ్ రిజిస్ట్రార్ల వారీ డాక్యుమెంట్లు, లక్ష్యం, ఆదాయం (కోట్లలో)**

| సబ్‌రిజిస్ట్రార్ | డాక్యుమెంట్లు | లక్ష్యం | ఆదాయం | శాతం |
|---|---|---|---|---|
| 1.అనకాపల్లి | 16,977 | 77.18 | 59.81 | 77.50 |
| 2చోడవరం | 12,404 | 22.64 | 14.22 | 62.80 |
| 3.కె.కోటపాడు | 4,949 | 7.24 | 5.25 | 72.62 |
| 4.కోటవురట్ల | 6,650 | 13.08 | 8.92 | 68.23 |
| 5.లంకెలపాలెం | 7,640 | 67.77 | 44.45 | 65.59 |
| 6.మాడుగుల | 4,248 | 8.50 | 5.39 | 63.47 |
| 7.నక్కపల్లి | 10,510 | 33.00 | 27.08 | 82.07 |
| 8.నర్సీపట్నం | 11,865 | 24.88 | 17.86 | 71.77 |
| 9.సబ్బవరం | 6,845 | 36.03 | 25.33 | 70.31 |
| 10.యలమంచిలి | 13,124 | 77.71 | 41.43 | 53.32 |

### ఉక్కుపై బిజెపి వేయి నాల్కల ధోరణి

నిలిపివేసే విషయాన్ని దాటవేసి, స్టీల్‌ప్లాంటుకు లాభాలు రప్పించండని యూనియన్ నాయకులకు, యాజమాన్యానికి హితబోధ చేశారని, ఇంతకంటే మోసం ఇంకొకటి ఉండదని అన్నారు. మనిషి కాళ్లు, చేతులకు బేడీలు వేసి పరిగెత్తమన్నట్లు మంత్రి ప్రకటన ఉందని ఎద్దేవా చేశారు.

బిజెపి ఎంపీ జివిఎల్ నర్సింహారావు శుక్రవారం స్టీల్‌ప్లాంట్ సిఎండితో చర్చలు జరిపి వర్కింగ్ క్యాపిటల్, ముడిసరుకు సమీకరణకు ఇతరుల మీద, బయట వ్యక్తుల మీద ఆధారపడకుండా ప్లాంటు యాజమాన్యం సమకూర్చుకునే ప్రయత్నం చేయాలని ఉచిత సలహానిచ్చారన్నారు. ప్లాంటు యాజమాన్యమే సమకూర్చుకునే పరిస్థితిని మోడీ సర్కారు కల్పించివుంటే కేంద్రం మీద ఎందుకు ప్లాంట్ ఆధారపడుతుందని అన్నారు. ఒక ఎంపీగా కేంద్రం మీద, బిజెపి అగ్ర నాయకత్వం మీద ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని జివిఎల్‌ను జగ్గునాయుడు ప్రశ్నించారు. ఏమాత్రం చిత్తశుద్ధి, బాధ్యత ఉన్నా స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు, వర్కింగ్ కేపిటల్, ముడిసరుకు సాధించాలని, రైల్వే రేక్స్ రాబట్టాలని, చేతకాకపోతే బాధ్యత నుండి తప్పుకోవాలని అన్నారు. ప్రజలను, ఉక్కు కార్మికులను వంచించడం ఆపాలన్నారు. ఉక్కు మంత్రిత్వ శాఖ శుక్రవారం మరో ప్రకటన చేస్తూ ఆర్ఐఎన్ఎల్ డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ పురోగతిలో ఉందని, ఎలాంటి స్తంభనాలేదని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ పురోగతిలో ఉందని ప్రకటించడం దారుణమని జగ్గునాయుడు అన్నారు. రెండు సంవత్సరాల నుంచి బిజెపి పాలకులు వేయి నాల్కలతోనే మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగాలని, మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సొంతంగానో, రాజకీయ పక్షాలను కలుపుకునో కేంద్రంపై పోరాడాలన్నారు. ప్రధాన ప్రాంతీయ పార్టీలు కూడా రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి సమైక్యంగా కేంద్రాన్ని నిలదీయాలని, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలని, పోరాడుతున్న కార్మికవర్గానికి అండగా నిలవాలని కోరారు.

### ప్రభాకర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సినీ దర్శకుడు ఆరిపాక ప్రభాకర్‌ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దాడి సత్యనారాయణ, అధ్యక్షులు ఎం.కృష్ణకిషోర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎపి మా సభ్యులు వెంకట్ రెడ్డి, రమేష్ యాదవ్, శివజ్యోతి, డేవిడ్ రాజ్, నిర్మలభాను పాల్గొన్నారు.

# విశాఖ నుంచి వారణాసికి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గంగ పుష్కరాల సమయంలో ప్రయాణికుల అదనపు రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం - బెనారస్ (వారణాసి) - విశాఖపట్నం మధ్య 08588/08587 వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని నిర్ణయించింది. 08588 విశాఖపట్నం - బెనారస్ (వారణాసి) వీక్లీ స్పెషల్ రైలు ఈ నెల 19 నుంచి మే 17 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 16.30 గంటలకు బెనారస్ చేరుకుంటుంది. 08587 బెనారస్ (వారణాసి) -విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు ఈ నెల 20 నుంచి మే 18 వరకు ప్రతి గురువారం సాయంత్రం 18.00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 20.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్ళు సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగూడ, కేసింగ, టిట్లాగఢ్, బలంగీర్, బర్గర్ రోడ్, సంబల్‌పూర్, ఝర్సుగూడ, రూర్కెలా, హతియా, రాంచీ, మురి, బర్కాకానా, డాన్‌హెర్నానా, లాంజ్‌హెర్నానాడ్ స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తాయి.

# 16న నిర్విరామ హాస్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఈ నెల 16న నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో 12 గంటలపాటు నిర్విరామ హాస్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్రియేటివ్ కామెడీ క్లబ్, హాస్య కామెడీ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. హాస్య కామెడీ క్లబ్ అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు మాట్లాడుతూ మనస్సును ఆహ్లాదపరిచే కామెడీతో రికార్డు సృష్టించాలని క్రియేటివ్ కామెడీ క్లబ్ అధ్యక్షుడు వేముల భాస్కరాచారి, సంయుక్త కార్యదర్శి డిఆర్‌కె.రావు కలిసి 120కి పైగా అంశాలపై, ప్రేక్షకులు అడిగే వాటిపై హాస్య చలోక్తులు మేళవిస్తూ హాస్యవదానం నిర్వహిస్తారని తెలిపారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సరికొత్త రికార్డును నమోదు చేయడం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 6:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు సాగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గౌరవ అతిథులుగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌లతో పాటు సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, స్టార్ మేకర్ లంక సత్యానంద్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

# 16న వడ్లపూడిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉక్కునగరం : ఈ నెల 16న శాలిని ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో వడ్లపూడిలో ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పి.రామకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కణితి హైస్కూల్ రోడ్డులో ఏడుగుళ్ల సెంటర్ వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేస్తామన్నారు. బిపి, సుగర్, థైరాయిడ్, నరాల బలహీనతతో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షించి చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

### గీతం వర్సిటీపై పోలీసుల తీరు దారుణం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గీతం విశ్వవిద్యాలయం చుట్టూ అర్ధరాత్రి పోలీసులు మోహరించి ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం దారుణమని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి అర్ధరాత్రి పోలీసులతో ఇంత రాద్ధాంతం చేస్తారా అని ప్రశ్నించారు.

విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో వారిని భయాందోళనలకు గురి చేయడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలు భీతిల్లుతున్నారని తెలిపారు. గీతం వర్సిటీ వద్ద కంచె వేసే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని పేర్కొన్నారు.

# చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ త్రినాధరావు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాచలం దేవస్థానంలో ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వామి నిజరూప దర్శనం, చందనోత్సవ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, స్వచ్ఛందసంస్థలు, ప్రజల సహకారంతో విజయవంతం చేస్తామని దేవస్థానం ఇఒ. వి త్రినాధరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యంగా కొండపైకి వచ్చే వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని స్వచ్ఛంద సేవా సంఘాల వారి సేవలకు ఆటంకం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చందనోత్సవం రోజున సింహగిరిపై పారిశుధ్య పనులను జివిఎంసి సహకారంతో చేపట్టడం ద్వారా భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రయాణికుల రాకపోకలకు వీలుగా ఆర్‌టిసి బస్‌సౌకర్యం , అత్యవసర వైద్యశిబిరాలు, అందుబాటులో అగ్నిమాపక వాహనాలు, ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎసిపి భీమారావు, జివిఎంసి ఎనిమిదో జోన్ కమిషనర్ మల్లు నాయుడు, ఆర్‌టిసి డిఎం రాజశేఖర్, గ్రామీణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ భాస్కర్, వివిధ విభాగాల అధికారులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యూట్ యాజమాన్యానికి చుక్కెదురు


సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి -తగరపువలస: చిట్టివలస జ్యూట్ మిల్లు యాజమాన్యానికి హైకోర్టులో చుక్కెదురైనట్లు చిట్టివలస జ్యూట్ మిల్లు లాకౌట్ బాధిత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎన్ అప్పలరాజు, అధ్యక్షులు వివిఎ నరిసింహరాజు, సింగిడి అప్పారావు, ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరమణ వెల్లడించారు. శుక్ర వారం లేబరుల సమావేశంలో మాట్లాడుతూ, చిట్టి వలస జ్యూట్ మిల్లు యాజమాన్యం, ప్రభుత్వంతో 2020 లో కుదుర్చుకున్న ఒప్పందం చెల్లదని పేర్కొంటూ తమ సంఘం వేసిన కేసుకు సంబంధించి ఈ నెల 11న విచారణ జరిగినట్లు వివరించారు. కౌంటర్ దాఖలు చేయాలని గతంలోనే యాజమాన్యానికి కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ నిరాకరించడంతో యాజమాన్యంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం జేసిందన్నారు. యాజమాన్యం తరపున వాదించే న్యాయవాది తప్పుకోవడంతో యాజమాన్యానికి కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్లు కార్మిక సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కేసును మరలా ఏప్రిల్ 25వ తేదీకి వాయిదా వేసినట్లు వివరించారు

## వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి25వ వార్డు దళిత వీధికి చెందిన గాంధీ దళిత సేవాసంఘం ప్రతినిధులు జోగిగల గణేష్, కనకరాజులతో పాటు మరోవందమంది దళితులు శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు సమక్షంలో వైసిపిలో చేరారు. వీరిని పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా రాజు ఆహ్వానించారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకటరావు, ముచ్చల పోలారావు, సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు సప్పంగి శ్రీను, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి .సునీల్, కనకరాజు, లక్ష్మయ్య, రామకృష్ణ, జి.కనకరాజు, సుధ, భవాని, సంతోష్, హరి,శ్రావణ్ పాల్గొన్నారు.

### ఇసుకలపాలెంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం పంచాయతీ పరిధిలోని ఇసుకలపాలెం గ్రామంలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, మండల టిడిపి నేతలు ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ అరాచక విధానాలు, నిరంకుశ, వేధింపుల పాలనను వివరించారు. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తేనే తెలుగుజాతికి మనుగడ ఉంటుందని వివరించారు. తెలుగుదేశం నేతలు కె.దామోదరరావు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానికంగా ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థిని పి.కావ్యకు కళాశాల ఫీజు చెల్లించే నిమిత్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు శుక్ర వారం రూ.10వేలు సాయం చేశారు. విద్యార్థినికి ఆర్థికసాయాన్ని సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షులు కె మల్లికార్జునరావు భీమిలిలో అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎం సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ, ఎం గోపి, పి దేవానంద్, కె నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## విఆర్‌ఎల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-పద్మనాభం : విఆర్‌ఎల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించినట్లు విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షుడు పొట్నూరు సాధు తెలిపారు. ఇంటర్మీడియేట్ విద్యార్హత కలిగిన విఆర్‌ఎలకు ప్రమోషన్లు, కనీస వేతనం రూ.26వేలు అమలు, డిఎ, హెచ్‌ఆర్‌ఎ, ఇతర సౌకర్యాల కల్పన, అటెండర్లు, వాచ్‌మెన్‌లుగా ఉద్యోగోన్నతి అవకాశం, నామినీగా పనిచేస్తున్న విఆర్‌ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు సాధు తెలిపారు,

## కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షునిగా శ్రీనుబాబు

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవాధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..సంఘం నాయకులు సినీ డైరెక్టర్ యాదకుమార్, అధ్యక్షులు క్యాలు జనార్ధన్ తదితరుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనుబాబు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అక్కయ్యపాలెం సింధూర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో జనార్దన్, ఇతర సంఘం పెద్దలు మాట్లాడుతూ సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడిగా, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షునిగా అనేక సేవా, సాంస్కృతిక సంఘాలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న శ్రీనుబాబును రెండు వేల మందికి పైగా కళాకారులున్న విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘానికి గౌరవాధ్యక్షుడుగా ఎన్నుకుని, అతని అమూల్యమైన సేవలనుసంఘానికి వినియోగించు కుంటామన్నారు. అదేవిధంగా సంఘం నిర్వాహక కార్యదర్శిగా పక్కి అరుణ సాయికుమార్ (శాస్త్రీయ నత్య విభాగం) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బాలు, విజయ, ఉపాధ్యక్షులుగా తాళ్లపాక సందీప్‌లను నూతనంగా నియమించినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనుబాబు మాట్లాడుతూ, కళాకారులందరినీ సమన్వయపరిచి, వారి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్న కళాకారుల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.నాగరాజు పట్నాయక్, ఈటీవీ ఫేమ్ సంగీత కళాకారులు ధనంజయ్, కీరవాణి ప్రసాద్, నంది అవార్డు గ్రహీతలు శివజ్యోతి, కన్నం వెంకటరమణారావు, డేవిడ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## మొక్కుబడిగా గ్రామసభలు

ప్రజాశక్తి-పద్మనాభం : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు పలు గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలు మొక్కుబడిగా సాగాయి. గ్రామసభలపై పలు గ్రామాల్లో కనీస ముందస్తు సమాచారం, ప్రచారం, దండోరా నిర్వహించలేదు. దీంతో ప్రజల హాజరు లేకుండా నాలుగుగోడల మధ్య కొద్దిమందితో గ్రామసభ అవుననిపించారు. పాండ్రంగి గ్రామంలో గ్రామసభ ఇద్దరు వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త, పిఎసిఎస్ అధ్యక్షుడు అప్పారావు, కొద్దిమంది వాలంటీర్లు మాత్రమే హాజరుకాగా, నాలుగుగోడల మధ్య గ్రామసభ అయిందనిపించారు. గ్రామసభల ప్రయోజనాలను, నిబంధలను విస్మరించి, మొక్కుబడిగాగ్రామసభ నిర్వహించడం నిష్ప్రయోజనమని ఒకటోవార్డు సభ్యుడు మహంతి అప్పలరమణ ఫిర్యాదు చేశారు. మండలంలోని పద్మనాభం. పాండ్రంగి పంచాయతీల పరిధిలో మునివానిపాలెం, సామయ్యవలస, ఏనుగులపాలెం, కుర్రపల్లి, బర్లపేట గ్రామాల్లో దండోరా వేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన సిపి


జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సిపి

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : విశాఖ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సిఎం త్రివిక్రమవర్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో డిసిపిలు,ఇతర అధికారులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలు

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు నగర శివారు ప్రాంతమైన పైనాపిల్ కాలనీ, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, సిఐటి డిఎస్‌పి కాళిదాసు ఆవిష్కరించారు. కాలనీ సంఘం నాయకులు కనకరాజు, గురుకుల పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, వైసిపి నేత పిల్లి వీర్రాజు, టిడిపి నేతలు పొత్రకండ ధర్మారావు, తురకపూడి బాలస్వామి పాల్గొన్నారు.

పెందుర్తి : 96వ వార్డు బిసి కాలనీ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్, బిసి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శరగడం చిన అప్పలనాయుడు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానికులు వేగి శ్రీనివాసరావు, అవగడ్డ సోమనాయుడు, కంది పెళ్లి తాతారావు, కొరాన పోతమ్మ, ఎర్ని బాబూరావు, లాలం అప్పలనాయుడు, పొట్నూరు రాంబాబు, కాకర రమణ, మేడిశెట్టి శ్రీనుపాల్గొన్నారు

### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వై రామకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవిలో ఎండలు మండుతున్న పరిస్థితుల్లో వడదెబ్బ తగలకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరుబయట ఏవైనా పనులుంటే ఉదయం పదిగంటల్లోగా ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలన్నారు. అత్యవసరమైతే తగు జాగ్రత్తలు తీసుకుంటేనే తప్ప, సాయంత్రం నాలుగు గంటల తర్వాత గానీ బయటకు రావొద్దని సూచించారు. కొన్ని రోజులపాటు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు అవసరమన్నారు. ఎక్కువగా ద్రవపదార్థాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కార్పొరేటర్ రాజాన రామారావు, పి నాగప్పారావు, పద్మ పాల్గొన్నారు.

## రేషన్ డిపోలో విజిలెన్స్ సోదాలు

ప్రజాశక్తి - ఆరిలోవ: రేషన్ డిపోలో నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున ఆరిలోవ పరిధి జలజయ్‌గాంధీ కాలనీలోఒక రేషన్ డిపోలో విజిలెన్స్ సిఐ లక్ష్మోజీ సారథ్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిపోలో రెండు టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ బియ్యం నిల్వలు ఎవరికి సంబంధించినవి అన్న విషయాన్ని తెలుసుకోవడానికి ఫోన్ సర్వర్ డౌన్‌లోడ్ కాకపోవడంతో పూర్తి స్థాయిలో జరపలేక పోయినట్లు అధికారులు డిపో నిర్వాహకుల నుంచి ప్రాథమిక విచారణ చేసి వెళ్ళిపోయారు. సర్వర్ అందుబాటులోకి వచ్చిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపి వెనుదిరిగారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14 నుంచి 20 వరకు జరుగనున్న వారోత్సవాలను డివిస్, భద్రతా విభాగం అధికారి చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. 'జాతీయ అవస్థాపన వృద్ధికి అగ్నిభద్రతపై అవగాహన' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారోత్సవాలకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరించారు. అగ్నిమాపకాధికారి జి శ్రీనివాసరాజు, హెడ్ కానిస్టేబుళ్లు జిఎస్‌కె రెడ్డి, టి వెంకటరావు, కె చక్రవర్తి, డ్రైవర్ ఆపరేటర్లు సిహెచ్‌విఆర్ మూర్తి, బి రామకృష్ణ పాల్గొన్నారు

## అన్నసమారాధన

ప్రజాశక్తి-సీతమ్మధార : 47వ వార్డు అంబేద్కర్ ఎస్టేట్‌లో సిద్ధివినాయక ఆలయం వార్షికోత్సవం సందర్భంగా 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, స్థానిక భక్తులు, ప్రజల సహకారంతో అన్నసమారాధనను ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు ప్రారంభించి, అన్నవితరణ చేశారు. ముందుగా సిద్ధివినాయకస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. వార్షికోత్సవంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 'మా నమ్మకం నువ్వే జగన్'కు స్పందన

ప్రజాశక్తి -మలగాడ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. శుక్రవారం వార్డులోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. వార్డు వైసిపి నేతలు సిహెచ్ నూకరాజు, బూసి అప్పలరెడ్డి, పిలకవర, శంకర్, గృహసారథులు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## రంజింపజేసిన సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి- సీతమ్మధార : 'పాటే మీ మా ప్రాణం' సంగీత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పౌర గ్రంథాలయంలో మూడు గంటలపాటు నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను రంజింపజేసింది. సోషల్ మీడియా స్టేట్ ఛైర్మన్ సన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేయగా, సంస్థ వ్యవస్థాపకులు నాగులపల్లి వెంకటేశ్వరరావు అమ్మను స్తుతిస్తూ 'అమ్మ అని పిలిచినా ఆలకించవేమమ్మా' అంటూ ప్రార్థన గీతం ఆలపించి, ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్


డ్రైనేజీ, కల్వర్టు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి -మధురవాడ : ఐదోవార్డు పరదేశీపాలెంలోజివిఎంసి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మొల్లి హేమలత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో స్థానికులు తన దృష్టికి తెచ్చిన తాగునీరు, డ్రైనేజీలు, కల్వర్టులు వంటి సమస్యలను ఒక్కటొక్కటిగా పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే అయ్యప్పనగర్, శారదానగర్ ప్రాంతాలలో తాగునీటి సౌకర్యం కల్పనకు రూ.కోటితో పనులు ప్రారంభమయ్యాయన్నారు. స్వతంత్రనగర్, పరదేశిపాలెం తదితర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, కల్వర్టు నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పల రాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి , భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతిని వాడవాడలా వేడుకగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.** - (ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)



కూర్మన్నపాలెంలో మాట్లాడుతున్న లోకనాథం

**ప్రజాశక్తి- కలెక్టరేట్ :** జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఐద్వా ఆధ్వర్యాన నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి మాట్లాడారు. అంబేద్కర్ మహిళా హక్కుల కోసం ప్రత్యేక కృషి చేశారన్నారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.ప్రియాంక, నాయకులు ఆర్.వరలక్ష్మి, బి.భారతి, కె.కుమారి, గౌరి, కె.అనురాధ, వి.ప్రభావతి, కామేశ్వరి, కె.వేణు పాల్గొన్నారు. జగదాంబ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు), డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నేతలు కె.నరసింగ రావు, కె.దుర్గారావు, వై.రాజు, పార్వతి, కెవిపి.చంద్రమౌళి, పెద్ది రాము, డివైఎఫ్ఐ నాయకులు కె.గణేష్ పాల్గొన్నారు. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, ఎవివి. సూర్యప్రతాప్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి పాల్గొన్నారు.

**ఎంవిపి.కాలనీ :** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడారు. అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో ఎయు వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో వర్సిటీ విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.అంజయ్య నగర్‌లో జరిగిన సభలో యుటిఎఫ్ నాయకులు అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు కోదండ, ఎం.చంటి, ప్రియాంక, దుర్గ, వీరస్వామి, నారాయణరావు పాల్గొన్నారు.

**విశాఖ పోర్టులో..**

అంబేద్కర్ జయంతి వేడుకలు విశాఖపట్నం పోర్టు అథారిటీలో ఘనంగా జరిగాయి. కాన్వెంట్ కూడలి దరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ఘన నివాళ్లర్పించారు. పోర్టు ఎస్సీ, ఎస్టీ అధికారులు సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ టికె.రామచంద్రన్ మాట్లాడారు. పోర్టు ఎస్సీ, ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవేశ్వరరావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎల్‌బి.అప్పన్న పాల్గొన్నారు.

**ఉక్కునగరం :** గిరిజన సంఘం అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, గిరిజన సంఘం నాయకులు వి.తిరుపతి రావు, చిన్నంనాయుడు, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు.

**అంబేద్కర్ భవన్‌లో..**

నగరంలోని బుల్లయ్య కాలేజీ దరి అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెవి.ప్రభాకర్, డాక్టర్ జి.అర్జున, ప్రొఫెసర్ సి.ప్రజ్ఞ, న్యాయవాది బైపా అరుణ్ కుమార్, జ్ఞాన వేణి, వేగి బాబూరావు, ప్రేమ్ బాబు, జి.సుధాకర్, బి.లూథర్‌బాబు, రవి సిద్ధార్థ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత డాబాగార్డెన్స్ ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా రామాటాకీస్ వద్దనున్న అంబేద్కర్ భవన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.

**గ్రంథాలయం ప్రారంభం**

అంబేద్కర్ భవన్‌లో ఆధునికీకరించిన గ్రంథాలయాన్ని ఎంపీ ఎంవివి.సత్యనారాయణ ప్రారంభించారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు. గ్రంథాలయాన్ని, అంబేద్కర్ భవన్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానన్నారు. ఆయనకు బొడ్డు కల్యాణరావు, జెవి.ప్రభాకర్, సత్యనారాయణ సొసైటీ ఆధ్వర్యాన తలపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

**ఎన్ఎస్‌టిఎల్‌లో..**

**కరాస:** ఎన్ఎస్‌టిఎల్ మానసి ఆడిటోరియంలో అంబేద్కర్ విగ్రహానికి సంస్థ డైరెక్టర్ వై శ్రీనివాసరావు, పి రవీంద్ర బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ఎస్‌టిఎల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ వెబ్ పోర్టల్‌ను సొసైటీ కార్యదర్శి శుభాకరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జడ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

**హిందుస్థాన్ జింక్‌లో...**

**గాజువాక :** హిందుస్థాన్ జింక్ రిటైర్డ్ ఎస్‌సి,ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి యూనియన్ గౌరవాధ్యక్షులు యు.జగన్నాథరావు పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దిమ్మల ప్రసాదరావు కోశాధికారి ఎం.అప్పారావు అధ్యక్షులు ఎస్.ఈశ్వరరావు, సభ్యులు గోపాలం సత్యనారాయణ పాల్గొన్నారు.

**సమైక్య అపార్ట్‌మెంట్‌లో ...**

**గాజువాక :** తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి అపార్ట్‌మెంట్ నివాసితుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ అధ్యక్షులు తౌడన్న, చిన్నం నాయుడు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఎంవి రమణ, జిఎం నాయుడు, డాక్‌యార్డ్, ఎల్ఐసి ఉద్యోగులు శ్రీనివాస్ చౌదరి, రవి మహిళా కమిటీ అధ్యక్షులు మణి, ఐద్వా కమిటీ సభ్యుల్లు వరలక్ష్మి, పద్మ నివాళులర్పించారు.



తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ వద్ద..



హిందుస్థాన్ జింక్ వద్ద ...

**గాజువాక.:** 67వ వార్డు సాయిరాంనగర్ స్వామి విద్యానికేతన్ హైస్కూల్‌లో అంబేద్కర్ జయంతిలో ప్రభుత్వ ప్రాంతీయ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత, జై భీమ్ నాయకులు శ్రీ భీమ్‌రావు, స్కౌట్స్ నాయకులు డాక్టర్ లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ డాక్టర్ పాలూరు లక్ష్మణస్వామి పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో అంబేద్కర్ జయంతిలో పోర్ట్ మాజీ ఎస్ఇ పొట్లూరు అప్పలరాజు, కెవిపిఎస్ నేత కూరపాటి అప్పారావు, జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న , సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.లోకేష్, వార్డా నగర నాయకులు దాసరి అప్పారావు పాల్గొన్నారు..

**భీమునిపట్నం** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్, ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల నివాళులర్పించారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ ఎస్ అప్పలనాయుడు, శ్రీను, అధ్యాపకులు ఆర్ ఉమా మహేశ్వరరావు, రాజేశ్వరరావు, అనురమ, మాధురి పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దంతులూరి వెంకటశివ సూర్య నారాయణ రాజు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, ఎంపిడిఒ పి వెంకటరమణ నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ప్రభుత్వ డైట్, కొండపేటలో అనపర్తి సూర్యప్రకాష్, అల్లిపిల్లి నరసింగ రావు, కె రామ సూరప్పుడు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, పరిశీలకులు కోట్ని బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు, మండల అధ్యక్షులు డిఎన్ రాజు పాల్గొన్నారు.

**తగరపువలసలో**..విల్సన్ పేటలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎస్ ప్రసన్న, కార్పొరేటర్ అక్కరమాని పద్మ పాల్గొన్నారు.

స్థానిక బంగ్లామెట్ట జంక్షన్ వద్ద సిఐటియు నేత రవ్వ నరసింగరావు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పారిశుధ్య కార్మికులు నివాళులర్పించారు.

**మధురవాడ** : ఏడో వార్డుబాపూజీ నగర్‌లో యువజన సంఘం నాయకులు డి సింహాచలం, రమణమ్మ, సిఐటియు జోన్ కార్యదర్శి పి.రాజ్‌కుమార్,ఐద్వా నేత డి కొండమ్మ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. డి సూరిబాబు, సురేష్, దిలీప్, కె. సూర్య, డి అప్పలరాజు పాల్గొన్నారు.

**ములగాడ** : కెవిపిఎస్ ఆధ్వర్యంలో 63వ వార్డు క్రాంతినగర్, కాకరలోవ చింతల్లోవ, 62వవార్డు ఎఎస్ ఆర్ కాలనీ, ప్రకాష్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, జనతా కాలనీ. బాపూజీ కాలనీ ,ప్రకాశనగర్ ఏడు గుళ్ళు 59వ వార్డు ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, 60వ వార్డు ఎంఐజి కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి. అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని పివి.సురేష్, కె.పెంటారావు ప్రారంభించారు. మల్కాపురం శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు నివాళులర్పించారు.

**సీతమ్మధార** : వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కె.కె రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, సారిపిల్లి గోవింద్, కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, పాల్గొన్నారు. 25వ వార్డు దళితవీధిలో గాంధీ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు చీరలను కెకె.రాజు పంపిణీ చేశారు. 46వవార్డు శాంతినగర్‌లో అంబేద్కర్ గృహ నిర్మాణ పనివారుల సంక్షేమ సంఘం, 47వవార్డు రాంజీ ఎస్టేట్‌లో రాంజీ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధనను రాజు ప్రారంభించారు. రామటాకీస్ దరి నేత్రవైద్యశాలలో ఆసుపత్రి సూపరెంటిండెంట్ డాక్టర్ విశ్వామిత్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు

**పెందుర్తి** : అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకులు జగన్, సిపిఐ నాయకులు ఆర్ శ్రీనివాసరావు నివాళులర్పించారు. పెందుర్తి శాఖ గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విశ్రాంత ఉద్యోగి జానకిరామ్, గ్రంథాలయ అధికారి సూర్యకళ నివాళులర్పించారు

**మాధవధార:** సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి వద్ద అంబేద్కర్. విగ్రహానికి. స్టీల్ ప్లాంట్ సిఐటియు నాయకులు. కూన వెంకటరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. సిపిఎం నేతలు సనపల రాంగోపాలరావు, కె.సుధాకర్‌రావు, బిటి స్వామి, జిఎన్ మూర్తి, కూన సత్యనారాయణ, నాయినబాబు, నాయుడు బాబు, నంబాల సంతోష్, పప్పల రామచంద్రరావు, ఎస్‌టివి రమణ మూర్తి, అన్నపు ఈశ్వరరావు, సనపల సత్యమూర్తి, సనపల అమ్ములు, కూన పార్వతీ, పప్పల శ్రీదేవి, కంచరపాలెం సిఐటియు నాయకులు ఒ.అప్పారావు,



పోర్టు వద్ద మాట్లాడుతున్న చైర్మన్ రామచంద్రన్

డివైఎఫ్ఐ నేత సనపల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

**గోపాలపట్నం** : ఎన్ఎడి కొత్త రోడ్ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పి.గణబాబు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. లక్ష్మీనగర్ నాలుగు కుళాయిల జంక్షన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా నేత పి ముత్యాలమ్మ నివాళులర్పించారు. సిపిఎం కార్యదర్శి బలివాడ వెంకటరావు పాల్గొన్నారు. 92వ వార్డు ఎస్‌సి, బిసి కాలనీలో జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, బాజీజంక్షన్ తోటపోలమాంబ గుడి వద్ద డిప్యూటీ మేయర్ జియ్యానిశ్రీధర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు

**పద్మనాభం** : పద్మనాభం జంక్షన్‌లో పునరుద్ధరించిన అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించి,నివాళులర్పించారు. దళిత నాయకుడు ఈర్ల ఈశ్వరారావు ఎంపిపి రాంబాబు, జెడ్‌పిటిసి గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు ఎంపిడిఒ ఎం విజయకుమార్, తహశీల్దార్ తోట శ్రీవల్లి, వైస్ ఎంపిపి ఈర్ల రాజేశ్వరి పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ నేత దేవరాపల్లి గణేష్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి, పొట్నూరు, గంధవరంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

**ఆరిలోవ:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆరిలోవ, అంబేద్కర్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారీ గొలగాని హరి వెంకట కుమారి నివాళులు అర్పించారు. వైసిపి నేత గొలగాని శ్రీనివాసరావు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు. **సిపిఎం ఆరిలోవ జోన్ ఆధ్వర్యంలో** అంబేద్కర్ విగ్రహానికి వి.నరేంద్రకుమార్, వి.కృష్ణమూర్తి, పి.శంకరరావు, నాగరాజు నివాళులర్పించారు. **టిడిపి ఆధ్వర్యంలో**.. పెదగదిలి, చినగదిలి, ఇందిరానగర్, ఆరిలోవ కాలనీల్లో కార్యక్రమాలు జరిగాయి. **వైసిపి ఆధ్వర్యంలో**..ఆరిలోవ కాలనీ, శివాజీనగర్, రామక్రిష్ణాపురం, పైనాపిల్ కాలనీల్లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ నివాళులర్పించారు.

**ఆనందపురం:** వేములవలస జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి నివాళులర్పించారు మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపిపిలు పాండ్రింకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ పాల్గొన్నారు. పెద్దపాలెంలో దళిత నాయకుడు ఉప్పాడ అప్పా రావు, సిఐ రామచంద్రరావు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ పాల్గొన్నారు. గ్రామీణ వైద్యులసంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు

**సింహాచలం:** ఎస్‌సికాలనీ, విజినిగిరిపాలెంలో అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి, వైసిపి నేతలు నివాళులర్పించారు.

**కంచరపాలెం :** కెవిపిఎస్ రక్షణ రంగ విభాగం, డిఫెన్స్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కంచరపాలెంలోని బిఎన్ఆర్ భవన్‌లో 'అంబేద్కర్ ఆలోచనలు - ప్రభుత్వ విధానాలు - సామాజిక న్యాయం' అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి కెజిహెచ్ రిటైర్డ్ ప్రొఫెసర్ వైఎల్.నర్సింగ రావు, నావెల్ డాక్‌యార్డు ఎస్‌సి, ఎస్‌టి లైజనింగ్ సెల్ అధికారి సి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు.డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు, కెవిపిఎస్ నేత బి.జగదీష్, టిఎన్‌టియుసి నేత దాడి జగదీష్, ఎన్‌సిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి పక్కి నాగేశ్వరరావు, ఎన్ఎడిసిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిఎ.స్వామి, వైఎ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ భవన్‌లో మాట్లాడుతున్న అర్జున్



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఐద్వా నేతలు



మాధవధారలో మాట్లాడుతున్న కూన వెంకటరావు



కంచరపాలెంలో...

# వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లాలోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.**

**అనకాపల్లి** : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడలే మానవాళికి శరణ్యమని కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి అన్నారు. స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉన్నతకాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో జెసి ఎం జాహ్నవి, డిఆర్‌ఒ వెంకటరమణ, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బీవీ సత్యవతి, వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మురళీకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు ఎస్పీలు విజయభాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు. ఆది ఆంధ్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల రాజేష్ ప్రధాన తపాలా కార్యాలయం, గవరపాలెం బోయగూడెం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లోనూ, రక్తదాన శిబిరంలోనూ పాల్గొన్నారు. ఏఎంఎఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గల్లా జయ బాబు, స్థానిక రామచంద్ర థియేటర్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మహేంద్ర ఫణి కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, యుటిఎఫ్ నాయకులు గొంది చిన్నబ్బాయి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మండలంలోని సంపతిపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభకు ప్రభుత్వ ప్రధాన సలహాదారు అజయ్ కళ్లం హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు.

**సబ్బవరం** : మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.సూర్యప్రకాష్ నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ సబ్బవరం సాయి నగర్ కాలనీ, నల్లరేగుల పాలెం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి హెచ్ఎం పి. రాధాకుమారి, ఎంఈఓ ఎస్.అప్పలరాజు, మండలంలోని అసకపల్లిలో ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షులు దువ్వు దుర్గాలు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

**కశింకోట** : మండలంలో బంగారయ్య పేటలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. తాళ్లపాలెంలో గ్రామ సర్పంచ్ రెల్లి నాగయ్యమ్మ, గ్రంథాలయంలో కాంగ్రేగుల జగన్నాధం, కశింకోటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మలుపు రెడ్డి కోటేశ్వరరావు నివాళులర్పించారు.


లా యూనివర్సిటీలో...

**పరవాడ** : మండలంలోని వాడచీపురుపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలా మాల వేసి నివాళులర్పించారు. ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ఆధ్వర్యాన పంచాయతీ పరిధిలోని సమ్మెంగిపాలెం, జాలరి పేట, చాకలిపేటలో వృద్ధులు, వితంతువులు, మహిళలకు 10 కేజీల చొప్పున బియ్యం 60 మందికి, విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ భోనంగి ఫార్మాసిటీ కాలనీలో సర్పంచ్ బోద్దపు శ్రీనివాసరావు, వాడచీపురుపల్లిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి నివాళులర్పించారు.

**అచ్యుతాపురం** : అచ్యుతాపురం స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్, వైస్ ఎంపిపి అల్లంపల్లి లక్ష్మి, జనపరెడ్డి నర్సింగరావు పూలమాల వేశారు. మోసయ్యపేటలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఒడిసెల శ్రీనివాసరావు నివాళులర్పించారు.

**కె.కోటపాడు** : మండలంలోని ఏ కోడూరు, సింగన్న దొరపాలెం, చౌడువాడ, సంతపాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. సీఐ తాతారావు, ఏ కోడూరు ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

**బుచ్చయ్యపేట** : మండలంలో వడ్డాది, బంగారు మెట్టలలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాజాం ఎస్సీ కాలనీలో మాజీ సర్పంచ్ నాగులాపల్లి సత్యనారాయణ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.


పరవాడ మండలం వాడచీపురుపల్లిలో..

**వడ్డాది** : బుచ్చయ్యపేట మండలం వడ్డాది, ఎల్బీపీ అగ్రహారం బంగారు మెట్ట, లోపూడి, ఎల్ సింగవరం తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జూపూడి ప్రభాకర్, జడ్పిటిసి దొండ రాంబాబు, కొలిమల అచ్చం నాయుడు ఎడ్ల రామ్మూర్తి పాల్గొన్నారు.

**రాంబిల్లి** : మండలంలోని నేవీకాలనీలో అంబేద్కర్ చిత్ర పటానికి ఎస్ఐ దీనబంధు, ఆర్ఐ రవికుమార్ నివాళులర్పించారు. గ్రామ పెద్దలు ఎన్.నాగేశ్వరరావు, అప్పలరాజు పాల్గొన్నారు.



పాయకరావుపేటలో...

**యలమంచిలి రూరల్** : మున్సిపాలిటీ పరిధి 21వ వార్డు మంత్రి పాలెం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, గోర్లి నానాజీ, బోద్దపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పాయకరావుపేట** : పాయకరావుపేటలో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి సుప్రీంకోర్ట్ న్యాయవాది వడ్డమూరి కృష్ణ స్వరూప్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, టౌన్ అధ్యక్షులు జెక్కల. సూరిబాబు, కార్యదర్శి చిరుకూరి అర్జున్, స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పెదపాటి నూకరాజు, మాలమహానాడు పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్. గారా విజయబాబు, మహిళా అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మి, ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ తాటిపర్తి అప్పారావు యాదవ్, అధ్యక్షులు ఈలపు నాగబాబు పాల్గొన్నారు.

**నర్సీపట్నంటౌన్** : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అల్లూరి యువ గిరిజన ఉద్యోగ సంఘ అధ్యక్షులు ఎస్.ధనార్జన్ పేర్కొన్నారు. అబీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జె.సింహాచలం ఎస్ ధర్మరాజు పాల్గొన్నారు.

చెట్టుపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి పాల్గొన్నారు.

మాజీ మంత్రి అయ్యన్న నివాసంలో అంబేద్కర్ చిత్ర పటానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయ్యన్న సతీమణి పద్మావతి, కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, రామరాజు, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి పాల్గొన్నారు.

**కోటవురట్ల** : మండల కేంద్రంలో రాట్నాల పాలెం వద్ద డిప్యూటీ తహసిల్దారు ఆనంద్, కృష్ణ ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్ నివాళులర్పించారు కోటవురట్ల సచివాలయంలో సర్పంచ్ అనిల్ కుమార్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నీలిగుంట గ్రామంలో సర్పంచ్ వరహాల బాబు, బికెపల్లిలో సర్పంచ్ లింగన్న నాయుడు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

**రావికమతం** : మండలంలో కొత్తకోటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కొత్తకోట ఎస్ఐ విభూషణరావు మాట్లాడారు.డిసిఎం ఎస్ డైరెక్టర్ జి.సత్య దేవ్, సర్పంచ్, ఉప సర్పంచ్ కొన లోవరాజు, పందల దేవ, ఎంపిటిసి పూడి దేవ, వైసీపీ నాయకులు శీలం శంకరరావు, జి.దొరబాబు, టిడిపి నాయకులు కోట సత్తిబాబు, అంబేద్కర్ సంఘం సభ్యులు మల్లేటి రాజు, బుల్లిబాబు పాల్గొన్నారు.

**యస్.రాయవరం** : కోర్రుప్రోలులో ఇంఛార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం, ధర్మవరం అగ్రహారంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ఉపసర్పంచ్ కలిగట్ల మాణిక్యం మాజీ సర్పంచ్ బంగారి, పెద్ద గుమ్ములూరు గ్రామంలో మాజీ ఏజర్ల వినోద్ రాజు, జెవిపాలెంలో సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ సూరిబాబు, వెంకటాపురంలో టిడిపి మండల అధ్యక్షులు అబద్దంలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

**నక్కపల్లి** : ఎంపీడీవో, ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గొల్ల బాబురావు నివాళులర్పించారు. ఎంపీడీవో సీతారామరాజు, ఈవో పిఆర్ డి వెంకటనారాయణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,ఎంపీపీ రత్నం ,జడ్పిటిసి కాసులమ్మ , సర్పంచ్ జయ రత్నకుమారి పాల్గొన్నారు.చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో గ్రంథాలయ అధికారి జనార్దన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌విఎన్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్.రాయవరం** : అంబేద్కర్ ఆశయాలతో గ్రామాభివృద్ధికి కృషి చేద్దామని కొరుప్రోలు ఇంఛార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం అన్నారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పిఎ సి ఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఎంపిటిసి వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్, కార్యదర్శి రామలక్ష్మి, ఆయుర్వేద వైద్యురాలు సుజాత పాల్గొన్నారు.

**గొలుగొండ** : ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో సర్పంచ్ లోచల సుజాత, ఎంపిపి గజ్జలపు మణికుమారి అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసి నివాళ్లు అర్పించారు.

**రోలుగుంట** : మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నిండుగొండ గ్రామంలో గ్రామ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో, ఎంకె.పట్నం గ్రామంలో కార్యదర్శి బాబూరావు, జె.నాయుడుపాలెం గ్రామంలో సిపిఎం కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, రోలుగుంట గ్రామంలో గ్రామ కార్యదర్శి రవికిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

## సిపిఎం ఆధ్వర్యాన...


అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో...

**అనకాపల్లి** : స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక, కర్షక భవనంలో సిపిఎం నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు ఎ.బాలకృష్ణ, ఆర్ శంకర్రావు, బొప్పే ఉమా మహేశ్వర రావు, గంట శ్రీరామ్, కె ఈశ్వరరావు, అల్లు రాజు, న్యాయవాది గంట సురేష్, సిహెచ్ శివాజీ, బుగిడి నూక అప్పారావు పాల్గొన్నారు.

**మునగపాక రూరల్** : 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నేటి పాలకులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని సిపిఎం నాయకులు వివి శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరావు, పెంటకోట సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంత బయలు వద్ద అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**సబ్బవరం** : స్థానిక దుర్గమాంబ ముఠా కళాసీల సంఘం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, ముఠా కళాసి సంఘం అధ్యక్షులు బర్ల రమణ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు మొల్లేటి గౌరీశ్వరరావు, కె. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**అచ్యుతాపురం** : స్థానిక జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం అచ్యుతాపురం డివిజన్ కన్వీనర్ ఆర్ రాము పూలమాల వేశారు. తిమ్మరాజుపేటలో అంబేద్కర్ విగ్రహానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు నివాళులర్పించారు. పార్టీ నాయకులు కె సోమనాయుడు పాల్గొన్నారు.


కె.కోటపాడులో..


చోడవరంలో...

**చోడవరం** : స్థానిక పాత బస్టాండ్‌లో సిపిఎం, సిపిఐ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ నాయుడు, వరలక్ష్మి, రెడ్డిపల్లి అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యారావు పాల్గొన్నారు.

**కె.కోటపాడు** : కె.కోటపాడు రెల్లివీధిలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, సిపిఐ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా పార్టీల నాయకులు గండి నాయనబాబు, యర్ర దేముడు, రొంగళి ముత్యాలనాయుడు, వేచలపు కాసుబాబు, గొర్లె దేముడుబాబు పాల్గొన్నారు.

**రాంబిల్లి** : రాంబిల్లిలో అంబేద్కర్ చిత్ర పటానికి సిపిఎం మండల మండల కార్యదర్శి జి. దేముడునాయు పూలమాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు.



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## చీరల పంపిణీ

**ప్రజాశక్తి-కె.కోటపాడు :** మండలంలోని చౌడువాడలో సీనియర్ పాత్రికేయుడు శిలపరశెట్టి మాణిక్యం తన భార్య నూకరత్నం జ్ఞాపకార్థం పేద మహిళలకు శుక్రవారం చీరలు, నగదు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా మాణిక్యం పేద మహిళలకు సేవలు అందిస్తున్నారని, ఇదే పద్ధతిలో ప్రతి ఒక్కరూ నిరుపేదలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి ఎరుక నాయుడు, పాల సంఘం అధ్యక్షుడు కుమార వెంకటరమణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరిశెట్టి బాబ్జి, పెంటకోట గణేష్ పాల్గొన్నారు.



నాగులాపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## నాగులాపల్లిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి- మునగపాక రూరల్ :** మండలంలోని నాగులాపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ జగన్ నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ వినయ్ కుమార్, స్థానిక ఎంపిటిసి మల్ల కాశీ సురేష్, వైస్ ఎంపీపీ చెందాడ దేవి పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

**ప్రజాశక్తి - యలమంచిలి :** మండలంలోని ములకలాపల్లి మైహోం సిమ్మెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో వ్యూహ సమేత శ్రీనివాసస్వామి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. మైహోం ఇండస్ట్రీ అధినేత జూపూడి రాజేశ్వరరావు ముంగింపు కార్యక్రమాల్లో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవ సందర్భంగా సాయంత్రం వరకు యాగశాలలో తీర్థప్రసాద గోష్టి, నిత్యారాధన, చతుస్థానార్చన, మూలమంత్ర హనన పారాయణాలు భార్య కుమారితో కలిసి నిర్వహించారు. ఉపాధ్యక్షులు జూపల్లి వినోద్‌కుమార్ భార్గవి దంపతుల చేతుల మీదుగా అహెూబిళ జీయర్ స్వామివారి మంగళ శాసనంలతో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, ఫ్యాక్టరీ ఉపాధ్యక్షులు విహెచ్.చౌదరి, స్థానిక భక్తులు, కార్మికులు, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జూపూడి రాజేశ్వరరావు దంపతులు

# అంబేద్కర్ విగ్రహానికి రుషిల్ డెకార్ కార్మికుల వినతి

**ప్రజాశక్తి-అచ్యుతాపురం**

తమ పనులు కల్పించాలని కోరుతూ పది రోజులుగా ఆందోళన చేస్తున్న స్థానిక ఎస్ఇజెడ్‌లోని రుషిల్ డెకార్ కంపెనీ ముఠా కార్మికులు శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీజెడ్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, కంపెనీ యాజమాన్యానికి ఎంతమందికి చెప్పిన పట్టించుకోవడం లేదని, విధిలేక రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహానికి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. ముందుగా ఎస్సే జెడ్ కాలనీలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేశారు. తమ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి పరిశ్రమ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మాట్లాడారు. రుషిల్ కంపెనీ మొండివైఖరి విడనాడాలన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులైన ముఠా కార్మికులు అందరికీ పరిశ్రమలో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి సత్తిబాబు, గణేషు, అప్పలనాయుడు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న రుషిల్ డెకార్ కంపెనీ ముఠా కార్మికులు

### సింహాచలంనాయుడు కుటుంబానికి

# న్యాయం జరిగే వరకూ పోరాటం



పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు, స్థానికులు

**ప్రజాశక్తి- అనకాపల్లి జిల్లా**

మండల కేంద్రంలో జామి సింహచలం నాయుడు మృతికి కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట శుక్రవారం నిరాహారదీక్ష చేపట్టారు. దీనికి ముందు మృతుని ఇంటి వద్ద నుంచి స్టేషన్ వరకు భారీ ర్యాలీ చేశారు. మృతుని తల్లి సింహచలమ్మకు మద్దతుగా వందలాది మంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న మాట్లాడుతూ సింహాచలంనాయుడు మృతి కేసు మొదటి నుండి ప్రజలకు అనుమానం కలిగించే విదంగానే దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. ఈ కేసును పోలీసులు కావాలనే నీరంగారంనస్తున్నారని ఆరోపించారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం లేదని, ఈ కేసును సిబిసిఐడికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సింహచలంనాయుడు కుటుంబానికి న్యాయం చేసే వరకు దేవరాపల్లి ప్రజానీకం, ప్రజాసంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. బాధితులు డిమాండ్ మేరకు కె కోటపాడు ఎస్సై దనుంజేయరావును అనకాపల్లి డిఎస్పి కేసు దర్యాప్తునకు ఆఫీసురుగా నియమించడంతో తాత్కాలికంగా నిరాహారదీక్షను విరమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిరెడ్డి దేముడునాయుడు, బండారు అప్పలనాయుడు, జామి సింహచలమ్మ, జామి శ్రీను, చొక్కాకుల దేముళ్ళు, సిహెచ్ రామునాయుడు, జామి చిన్నంనాయుడు, జె సన్నిబాబు ఆదికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పశువుల సంతకు రేకుల షెడ్డు

**ప్రజాశక్తి-అచ్చుతాపురం :** అచ్చుతాపురంలో ప్రతి శుక్రవారం జరిగే పశువుల సంతకు జిల్లా నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పశువులు వస్తుంటాయి. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు తీసుకుని రైతులు వస్తుంటారు. ఎండైనా, వానైనా వాటిని విక్రయించేంతవరకు బహిరంగ ప్రదేశంలోనే నిల్చుని ఉండేవారు. అయితే అచ్యుతాపురం సర్పంచ్ కె విమల నాయుడు సంతలో పశువులు, రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో పెట్టుకొని సంత ప్రదేశంలో భారీ రేకుల షెడ్డు నిర్మించారు. శుక్రవారం వీచిన వడగాల్పులకు తట్టుకోలేని రైతన్నలు పశువులను తీసుకొని షెడ్లో సేద తీరారు. రైతన్నలకు, పశువులకు ఉపయోగపడేలా షెడ్ నిర్మించిన సర్పంచ్‌ను పలువురు అభినందించారు.



షెడ్డు కింద పశువుల సంత జరుగుతున్న దృశ్యం

## నాగబాబు పర్యటనను విజయవంతం చేయండి

**ప్రజాశక్తి-అచ్యుతాపురం**

జనసేన పార్టీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మే7 పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదెల నాగబాబు వస్తున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అచ్చుతాపురం జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంబిల్లి మండలం వెంకటాపురం జంక్షన్ లో జనసేన పార్టీ నూతన భవనం ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి రామదాసు , పైలా రామనాయుడు , టెక్కలి పరశురాము, బొద్దపు శ్రీనివాసరావు, లాళం సోము నాయుడు, కాళ్ళ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి ఆరోగ్య మేళాను ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

## యోగాతో మానసిక ఆరోగ్యం

**ప్రజాశక్తి- కశింకోట :** యోగా మానసిక ఆరోగ్యాన్ని ఇస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హేమంత్ అన్నారు కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ చేయటం వలన ఆరోగ్యం,క మానసిక ఆనందం, వివిధ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు తిరుపతి రావు, యశోద, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, సర్పంచి మంత్రి జయరజనీ, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు శారదా బాయ్, డాక్టర్ మురళి కృష్ణ, లూసీ కార్డిలియ, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## 16న ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి -మునగపాక రూరల్ :** మండలంలోని నాగులపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో అనకాపల్లి పద్మావతి ఆర్థోపెడిక్ సెంటర్ వారిచే ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆర్థోపెడిక్ సెంటర్ నిర్వాహకులు తెలియజేశారు. ఆరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరానికి మణిపాల్ యూనివర్సిటీ డాక్టర్ ఆళ్ల వసంత కుమార్ పర్యవేక్షణలో ఎముకలు, కీళ్లు, నరముల శస్త్ర చికిత్స నిపుణులు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాల పైబడిన వారికి రూ.2500 విలువచేసే ఎముకల సాంద్రత పరీక్ష (బిఎండి) ఉచితంగా చేయబడుతుందని, కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'చిట్టినాడ్' రోడ్డు పనుల అడ్డగింత

**ప్రజాశక్తి- కశింకోట**


మండలంలోని తాళ్ళపాలెం ఏఎస్ పేట గ్రామంలో ఉన్న చిట్టినాడ్ సిమెంట్ కంపెనీ పంటకాలువ తవ్వి రోడ్డు నిర్మాణం చేసే పనులను శుక్రవారం తాళ్ళపాలెం గ్రామ యువత, ప్రజలు అడ్డుకున్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు వెళ్లే పంటకాలను చిట్టినాడు సిమెంట్ కంపెనీ వారు తవ్వేసి రోడ్డు వేయడం సరికాదని వారు పేర్కొన్నారు. గో బ్యాక్ చిట్టినాడ్ కంపెనీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ ఉద్యోగి చిన్న సన్యాసినాడు, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభ నారాయణరావు, అద్దంకి సతీష్, వైయస్సార్ పార్టీ నాయకులు చిన్ని రాజీవ్, మేరపురెడ్డి ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు



నిరసన తెలుపుతున్న మహిళలు

# అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటం

ప్రజాశక్తి -నక్కపల్లి: అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా హెటిరో పైపులైనుకు వ్యతిరేకంగా పోరాడతామని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, మత్స్యకారులు స్పష్టం చేశారు. హెటిరో మందుల కంపెనీ కొత్తగా వేస్తున్న పైపు లైన్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహాధర్నా శుక్రవారం 498వ రోజుకు చేరింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, హెటిరో మందుల కంపెనీ చట్టాలను ఉల్లంఘించి, రాజకీయ పలుకుబడితో బలాన్ని ఉపయోగించి నిరుపేదలైన మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. మత్స్యకారుల ఉపాధిని, ఆరోగ్యాలను దెబ్బ దెబ్బ తీస్తుందన్నారు. 498 రోజుల నుండి పైప్ లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు ఐక్య పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను, చట్టాలను నమ్ముకుని న్యాయ పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ పోరాటంలో న్యాయం, ధర్మమే గెలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోసల సోమేశ్వరరావు, చేపల సోమేష్, పిక్కి తాతీలు, కోడా కాశీరావు, మైలపల్లి జాను, మైలపల్లి బాపూజీ, కారే కోదండ పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న అప్పలరాజు, మత్స్యకారులు

# పలుచోట్ల గ్రామసభలు

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఏఎల్‌పురంలో సర్పంచ్ లోచల సుజాత, పుత్తడిగైరంపేటలో సర్పంచ్ పత్తి రమణ, ఎన్.కంఠారంలో సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి, జోగంపేటలో సర్పంచ్ జువ్వల లక్ష్మి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నక్కపల్లి :మండలంలోని పలు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. నక్కపల్లిలో సర్పంచ్ జయ రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎంపిడివో సీతారామరాజు, ఈఓపిఆర్డి వెంకట నారాయణ పాల్గొన్నారు. పంచాయతీ అభివృద్ధి, గ్రామంలో చేపట్టవలసిన పనుల రూపకల్పన, ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ

# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -సబ్బవరం: స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆ శాఖ అధికారి ఎస్.దిలీప్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పతాక ఆవిష్కరణ చేసి, జెండా ఊపి అగ్నిమాపక శకటాన్ని ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక వరోత్సవాల కార్యక్రమాలకు సంబంధించి కర పత్రాలను, గోడ పత్రికలను ఆవిష్కరించారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అగ్ని నివారణ పద్ధతులపై నమూనా డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

యలమంచిలి : నిప్పుతో చెలరేగే ప్రమాదాలకంటే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని ఆధునిక సాంకేతిక పరికరాలతో అరికట్టాలని యలమంచిలి మండల పరిషత్ అధ్యక్షులు బోదెపు గోవిందరావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ సూచనలిచ్చారు. అగ్నిమాపక అధికారి డి.రాంబాబు మాట్లాడుతూ వారోత్సవాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో స్థానిక ఫైర్ ఆఫీసు మహిళలు, సర్పంచ్‌లు కూడా పాల్గొన్నారు.


సబ్బవరంలో ప్రారంభిస్తున్న సిబ్బంది

**ఎన్‌టిపిసిలో...**

పరవాడ : ఎన్‌టిపిసి సింహాద్రిలో అగ్నిమాపక వారోత్సవాలు కార్యక్రమాని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. సంస్థ జీయం డిపి పాత్ర అమరవీరుల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. అగ్నిమాపక శాఖ కరపత్రాలు బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు, సిఐఎస్ఎఫ్ యూనిట్ కమాండర్ వికె ప్రభాకర్, అగ్నిమాపక అధికారి రఘువరన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28 నుంచి పారిశుధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-పాడేరు: జిల్లా ఆస్పత్రిలోని పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సూపరింటెండెంట్ కె.కృష్ణారావు, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు, నారాయణలకు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసులో వేతన సమస్యలను వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలో పాడేరు జిల్లా ఆసుపత్రి, అరకు వేలి, చింతపల్లి, ముంచంగి పుట్టు,ప్రైమరీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రిలో సానిటేషన్ (పారిశుధ్య), సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు 16,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాల నుండి ప్రావిడెంట్ ఫండ్ కోత విధించి మిగిలిన జీతం ఇవ్వవలసి ఉండగా, సదరు కాంట్రాక్టర్ కేవలం శానిటేషన్ కార్మికులకు రూ.9000 నుండి 10,700లు మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. సెక్యూరిటీ కార్మికులకు రూ.8,366, చింతపల్లి, ముంచంగిపుట్టు కార్మికులకు కేవలం రూ.9000 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన జీతం ప్రకారం పీఎఫ్. ఈఎస్ఐ జమ పోను ప్రతీ కార్మికునకు కనీస వేతనం రూ.13,900 జీతం ఇవ్వాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్ తక్కువ వేతనం ఇస్తున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక యూనియన్ కార్యదర్శి ఆర్ ముత్యాలమ్మ, కార్యవర్గ సభ్యులు గాటి, పుణ్యవతి, కొండమ్మ, నాగమణి, సింహాచలం, లక్ష్మణ్, శ్రీధర్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న నాయకులు, పారిశుధ్య కార్మికులు


పీనారిపాలెంలో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

## భానుడు భగభగ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నంలో భానుడు శుక్రవారం నిప్పులు చెలరేగాడు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. గత నాలుగు రోజులుగా కాస్తున్న ఎండకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 10 గంటల నుండే ఎండ తీవ్రంగా కాయడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇళ్ల నుంచి బయటకు రాలేదు. దీనికితోడు ఉక్కపోత అధికంగా వుండటంతో ఇబ్బంది పడుతున్నారు.

## టిడిపి హయాంలోనే దోపిడీ

- ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: టిడిపి హయాంలో రాష్ట్రాన్ని దోచుకుంది అయ్యన్న, చంద్ర బాబులేనని ఎమ్మెల్యే గణేష్ విమర్శించారు. మీడియాకు ఆయన పంపిన వీడియోలో మాట్లాడుతూ, అమలాపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మంలో అయ్యన్నపాత్రుడు చేసిన విమర్శలపై ఎమ్మెల్యే స్పందించారు. టీడీపీ హయాంలో ఇసుక, నీరు చెట్టు పథకంలో దోపిడి చేశారన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చి 60 హామీలు కూడా నెర వేర్చలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నా మన్నారు. ఏదో విధంగా తమ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఏ గ్రామంలో అయ్యన్నపాత్రుడు సమావేశాలు పెట్టి విమర్శలు చేస్తారో వెంటనే నాయకులు అదే రీతిలో విమర్శించాలన్నారు.

## దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని బుచ్చంపేట గ్రామ పంచాయతీ పరిధి జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ తన సొంత నిధులతో పలువురు నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.


దప్పట్లు ఇస్తున్న రమణ


ప్రారంభిస్తున సర్పంచ్

## కుళాయిలు ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కొంగసింగి గ్రామంలో వీధి కుళాయిలను సర్పంచ్ యలమంచిలి సూరకర్తం శుక్రవారం ప్రారంభించారు. రెండున్నర లక్షల పంచాయతీ నిధులతో వీధి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమణ, టీడీపీ నాయకులు యలమంచిలి వరహాలబాబు, గ్రామ వైసిపి నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మన్యంలో విస్తారంగా వర్షాలు

ప్రజాశక్తి- హుకుంపేట: మండలంలో గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో వేరుశెనగ రైతుల పనులకు ఆటంకం కలుగుతోంది. వర్షాలు కురుస్తుండడంతో వేరుశనగ పంట దిగుబడి లేకుండా మొక్కలు కుళ్లి పోయే పరిస్థితి వస్తుందని రైతులు అంటున్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాశక్తి-గొలుగొండ: కృష్ణదేవిపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా పిచ్చి మొక్కలు, తుప్పలను శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేంద్ర మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు తొలగిస్తున్న కూలీలు

# ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-యస్.రాయవరం:ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా నేషనల్ హెల్త్ అండ్ వెల్ నెస్ డే పురస్కరించుకొని సర్వసిద్ధి పిహెచ్‌సి ఎనిమిది గ్రామ సచివాలయాల్లో ఆరోగ్యంపై అవగాహన శిబిరాలు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్‌లు ఎస్.ఎస్.వి.శక్తి ప్రియ, డాక్టర్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా మలేరియా ఇంఛార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ఎస్.రాయవరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభనుద్దేసించి మాట్లాడుతూ, యోగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వడదెబ్బ తగిలితే. శరీరంనకు కలిగే నష్టం, కీటక జనిత వ్యాధులయిన డెంగీ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు జ్వరాలు రాకుండానూ, దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిలువ వున్న పాత్రల పై తప్పనిసరిగా మూతలు ఉంచాలన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# మోడీని గద్దె దించుదాం

## సిపిఐ, సిపిఎం ప్రచార భేరిలో నాయకులు



భీమిలిలో...



అనకాపల్లిలో ప్రచార భేరిలో పాల్గొన్న నాయకులు

**బిజేపీని సాగనంపుదాం..దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన ప్రచార భేరి శుక్రవారం ప్రారంభమైంది. అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో నాయకులు ర్యాలీలు చేపట్టారు.**

ప్రజాశక్తి- యంత్రాంగం

**నర్సీపట్నంటౌన్:** బిజేపీని సాగనం పుదాం..దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సిపిఐ, సిపిఎం, డి.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యాన ప్రచారం భేరి చేపట్టారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, డి.సత్తిబాబు మాట్లాడుతూ, రాజ్యాంగంలోని చట్టాలను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచి పరిపాలన సాగిస్తుందన్నారు.ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు డిసిహెచ్ రాజబాబు, జి.గురు బాబు, శివలంక కొండారావు, ఎ. రాజు, ఎల్, గౌరీ పాల్గొన్నారు.

**అనకాపల్లి :** ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని రక్షించుకుందామని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ప్రచార భేరి కార్యక్రమాన్ని శుక్రవారం అంబేద్కర్ జయంతి సాక్షిగా ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎ.బాలకష్ణ, ఆర్ శంకర్ రావు, గంట శ్రీరామ్, సిపిఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, వై ఎన్ భద్రం మాట్లాడుతూ బిజెపి హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ దేశ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతుందని తెలిపారు. దేశ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిని అణగదొక్కుతూ బ్రిటిష్ పాలనను గుర్తు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వియ్యపు రాజు, నరాల శెట్టి సత్యనారాయణ, వీరాచారి, సిపిఎం నాయకులు బుగిడి నూక అప్పారావు, విత్తనాల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.


గాజువాకలో....

**గాజువాక :** కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పాదయత్ర, ప్రచార ర్యాలీలు నిర్వహించారు. గాజువాక వంద అడుగుల రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వామపక్షనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ప్రచార పాదయాత్ర ప్రారంభించి, మీసేవ రోడ్డు, చిన గంట్యాడ, కణితి రోడ్డు మీదుగా చినగంట్యాడ కూడలి వరకు పాదయాత్ర నిర్వహించి, ఇంటింటా కరపత్రాలు పంపిణ చేశారు. చిన గంట్యాడ కూడలిలో నిర్వహించిన సభలో వామపక్ష పార్టీల నేతలు కసిరెడ్డి సత్యనారాయణ, ఎం రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రామికుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ పరిశ్రమలు, సంస్థలను ప్రయివేటుకు దారాధత్తం చేసే ప్రయత్నాలు ముమ్మర మయ్యాయని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైపోయిందని వాపోయారు. ప్రజాభిప్రాయాలకు కనీస విలువివ్వని మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు ఎల్లేటి శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, తాండ్ర కనకరాజు, అప్పారి విష్ణుమూర్తి, కె రాజబాబు, ఎ.లోకేష్, కె.పోతన్న, దాసరి అప్పారావు, వై.లక్ష్మణరావు, మహిళా సమాఖ్య నాయకురాలు పిల్లా సూర్యపద్మ పాల్గొన్నారు


పెందుర్తిలో...

**మధురవాడ:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలు విడనాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ మధురవాడ జోన్ కమిటీల ఆధ్వర్యంలో ఏడో వార్డు మల్లయ్యపాలెంలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మల్లయ్యపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక పెద్దలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారభేరి నిర్వహించారు. ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, ఇతరత్రా విభజన హామీలు అమలు చేయక, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే ఈ ప్రచారభేరి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ మధురవాడ జోన్ కార్యదర్శులు డి.అప్పలరాజు, వి సత్యనారాయణ, సిపిఐ నగర నాయకురాలు మహ్మద్ బేగం, పి వెంకన్న, జి.వేలంగినిరావు, సిపిఎం నేతలు పి.రాజ్‌కుమార్, బి భారతి, డి కొండమ్మ, కెవిపిఎస్ నేతలు కె. నాగరాజు స్థానికులు బి అప్పలరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

**తగరపువలస :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలపై సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్ర వారం ప్రచార భేరి పాదయాత్ర నిర్వహించారు. చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ జంక్షన్‌కు చేరుకుంది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మెయిన్ రోడ్డు, గ్రంథాలయం వీధి, గొల్లవీధి, సంతపేట, కొండపేట, బంగ్లా మెట్ట ప్రాంతాల్లో విస్తృతంగా ర్యాలీ నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నేతలు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, కె నాగరాణి, అల్లు బాబూరావు, కె రాంబాబు పాల్గొన్నారు

**పెందుర్తి** : కులాలు,మతాల మధ్య చిచ్చుపెట్టి, విభజించి, పాలించు ధోరణిలో నిరంకుశ విధానాలను అమలు చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిపిఎం జిల్లా కమిటీ నాయకుడు జగన్, న్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం 96వ వార్డు పెందుర్తిలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. విభజన హామీలను తుంగలో తొక్కడంతోపాటు అమరావతి రాజధాని, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వంటి అంశాలతో రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.దగ్గువానిపాలెం వీధుల్లో ప్రచారభేరి నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు, వామపక్ష పార్టీల కార్యకర్తలు రామారావు, అప్పల నాయుడు, రామ్, రమణ పాల్గొన్నారు.


మధురవాడలో..


నర్సీపట్నంలో...